# BVRIT HYDERABAD College of Engineering for Women

**Dept. of ECE conducted Medhanvesh -2018 –A National Level Students Fest on 24.01.2018 and 25.01.2018.**

## విద్యార్థులు ఎప్పటికప్పుడు కొత్త విషయాలు నేర్చుకోవాలి



సదస్సుకు హాజరైన ప్రతినిధులు

జగద్గిరిగుట్ట: సాంకేతిక పరిజ్ఞానం కొత్త పుంతలు సంతరించుకుంటున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం మేథాన్వేష్ ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ అంబేడ్కర్ ఎడ్యూకేషన్ సొసైటీ సెక్రటరీ జి. వినోద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మేథాన్వేష్ లాంటి సాంకేతిక విషయాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయని అన్నారు. టీసీఎస్ డెవ్ ఆఫ్ అధిపతి ఆమ్బ్లి, ప్రిన్సిపాల్ సునీత ఉన్నారు.

సాక్షి
Thu, 25 January 2018
epaper.sakshi.com//c/25671021

# బీవీఆర్ఐటీలో సాంకేతికోత్సవం మేధాన్వేష్-2018



పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు



మేధాన్వేష్‌లో పాల్గొన్న ప్రముఖులు

బాచుపల్లి, జనవరి 24 (ప్రభ న్యూస్) : బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతికోత్సవం మేధాన్వేషన్-2018 ఘనంగా ఆరంభమైంది. ఈ సంవత్సరం ఈ కార్యక్రమంలో భిన్నమైన పోటీలను విద్యార్థినులు నిర్వహించారు. వాటిలో ప్రధానంగా సాఫ్ట్‌వేర్ హాకథాన్, ఎలక్ట్రానిక్ ఉపకరణాల హాకథాన్ నిర్వహించారు. వీటిలో పాటు వినూత్నంగా గ్లైడర్ పోటీలు, వాయువిహంగ్ సరికొత్త ఐడియాల కోసం స్మార్ట్ ఐడియా ఛాలెంజ్, ఇంగ్లీషు నైపుణ్యాల అభివృద్ధి కొరకు మిరాకీ పోటీలను నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎడ్యూకేషన్ సొసైటీ సెక్రటరీ గడ్డం వినోద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టెక్నాలజీ (సాంకేతికత) కొత్త పుంతలు సంతరించుకుంటున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. మేధాన్వేష్ లాంటి సాంకేతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయని సూచించారు. విశేష అతిథిగా టీసీఎస్ డెవ్ ఆప్స్ అధిపతి అమ్బ్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కూడా హకథాన్‌లను నిర్వహిస్తామని, అవి తమని సాంకేతిక అంశాల్లో లోతుగా విశ్లేషణ చేసేందుకు వీలవుతుందని తెలిపారు. అటువంటి కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. సాంకేతిక అంశాలపై పట్టుదల వ్యక్తులకు ఉపాధి అవకాశాలు మెండుగా కలవని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ కే.వీ.ఎస్.సునీత మాట్లాడుతూ.. ఎప్పటి వలెకాకుండా ఈ సారి వినూత్నంగా ఈ టీచ్ టెస్ట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ అంశాలలో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మేధాన్వేష్-2018 కార్యక్రమానికి 20కి పైగా స్టాల్‌ను విద్యార్థినులు నిర్వహించారు. అందులో తమ హస్తకళలు, వంటకాలు, సరదా ఆటలను ప్రదర్శించారు. విద్యార్థినీవిద్యార్థుల తోటి కళాశాల ప్రాంగణం కిక్కిరిసింది. ఈ కార్యక్రమంలో మేధాన్వేష్ -2018 సమన్వయకర్త డాక్టర్ అన్వర్‌పాషా, కళాశాల ఏవో రాము, అధ్యాపక, అధ్యాపకేతల బృందం, కళాశాల విద్యార్థినులు విశేషంగా పాటుపడి విజయవంతం చేశారు.

హైదరాబాద్ ఆంధ్రప్రభ Thu, 25 January 2018
epaper.prabhanews.com//c/25671096

గురువారం 25, జనవరి 2018

# కొత్త పుంతలు సంతరించుకుంటున్న టెక్నాలజీ



బాచుపల్లి,మేజర్‌న్యూస్ : విద్యార్థులు టెక్నాలజీలో కొత్త పుంతలు సంతరించుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గడ్డం వినోద్ పేర్కొన్నారు. బాచుపల్లిలోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతికోత్సవం "మేధాన్వేష్" - 2018 బుధవారం ఘనంగా ఆరంభమైంది. ఈ సంవత్సరం భిన్నమైన పోటీలను విద్యార్థినులకు నిర్వహించారు. అందులో ప్రధానంగా సాఫ్ట్‌వేర్ హాకథాన్, ఎలక్ట్రానిక్ ఉపకరణాల హాకథాన్ నిర్వహించారు. వీటితో పాటు వినూత్నంగా గ్లైడర్ పోటీలు, "వాయువిహంగ్" సరికొత్త ఆలోచనల కోసం స్మార్ట్ ఐడీయా చాలెంజ్, ఇంగ్లీష్ నైపుణ్యాల అభివృద్ధి కోసం మిరాకీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వినోద్ హాజరై మాట్లాడుతూ టెక్నాలజీ కొత్త పుంతలు సంతరించుకుటున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు సైతం కొత్త విషయాలను నేరుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మేధాన్వేష్ వంటి సాంకేతిక కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో జరిగే పోటీలలో పాల్గొనే విద్యార్థులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విశేష అతిథిగా టీసీఎస్ డెవ్ ఆప్స్ అధిపతి ఆమ్బ్లి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తమ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కూడా హారథాన్‌లను నిర్వహిస్తామని, అవి తమను సాంకేతిక అంశాల యందు లోతుగా విశ్లేషణ చేసేందుకు వీలవుతుందన్నారు. అటువంటి కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని కొనియాడారు. సాంకేతిక అంశాలపై పట్టుగల వ్యక్తులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. విద్యార్థులు తమ చదువుతో పాటు వివిధ కంపెనీల్లో ఇంటర్న్‌షిప్ చేయాలని సూచించారు. అందువల్ల కంపెనీలకు కావాల్సిన నైపుణ్యాలను నేర్చుకోగలరని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ సునీత మాట్లాడుతూ ఎప్పటివలె కాకుండా ఈసారి వినూత్నంగా ఈ టెక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. వివిధ అంశాలలో పోటీలను నిర్వహించడం జరుగుతోందన్నారు. మేధాన్వేష్ - 2018 సమన్వయకర్త డాక్టర్ పాషా మాట్లాడుతూ మొత్తం 58 కళాశాల విద్యార్థినీ విద్యార్థులు ఈ సాంకేతిక కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. మేధాన్వేష్-18 కార్యక్రమానికి 20కి పైగా స్టాళ్లను విద్యార్థినులు నిర్వహించారు. అందులో తమ హస్తకళలు, వంటకాలు, సరదా ఆటలను ప్రదర్శించారు. విద్యార్థినీ విద్యార్థులతోటి కళాశాల ప్రాంగణం క్రిక్కిరిసింది. ఈ కార్యక్రమానికి కళాశాల ఏఓ రాము, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, కళాశాల విద్యార్థినులు విశేషగా పాల్గొని విజయంతం చేశారు.

సూర్య Thu, 25 January 2018
epaper.suryaa.com//c/25671051

# బీవీఆర్ఐటీలో మేధాన్వేష్ ప్రారంభం



మేధాన్వేష్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న వినోద్ తదితరులు

**దుండిగల్ (నమస్తేతెలంగాణ):** బాచుపల్లి మండల కేంద్రంలోని బీవీఆర్ఐటీ మహిళ ఇంజినీరింగ్ కళాశాలలో మేధాన్వేష్-2018 పేరిట నిర్వహిస్తున్న సాంకేతికోత్సవం బుధవారం ప్రారంభమైంది. ఇందులో భాగంగా వివిధ పోటీలను విద్యార్థినిలకు నిర్వహించారు. ప్రధానంగా సాఫ్ట్‌వేర్ హాక్‌థాన్, ఎలక్ట్రానిక్ ఉపకరణాల హాక్‌థాన్, వాయువిహంగ్, స్మార్ట్ ఐడియా చాలెంజ్, మిరాకీ వంటి పోటీల్లో విద్యార్థినిలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.బీఆర్.అంబేద్కర్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గడ్డం వినోద్ హాజరై ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్నాలజీ కొత్త పుంతలు సంతరించుకుంటున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. విశేష అతిథిగా హాజరైన టీసీఎస్ డెవలప్ అధిపతి ఆమ్‌బ్లీ మాట్లాడుతూ తమ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కూడ హాక్‌థాన్‌లను నిర్వహిస్తామని, అవి తమని సాంకేతిక అంశాలలో లోతుగా విశ్లేషణ చేయుటకు వీలవుతుందని తెలిపారు. కళా శాల ప్రిన్సిపాల్ డా.కేవీఎన్.సునీతా మాట్లాడుతూ ఎప్పటి వలే కాకుండా ఈసారి వివిధ అంశాలతో వినూత్నంగా టెక్నోఫెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మేధాన్వేష్-2018 సమన్వయకర్త డా.అన్వర్‌పాషా మాట్లాడుతూ మొత్తం 58 కళాశాలలకు చెందిన సుమారు 500కు పైగా విద్యార్థులు ఈసాంకేతిక కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. 20కి పైగా స్టాళ్లను ఏర్పాటు చేసిన విద్యార్థినిలు అందులో హస్తకళలు, వంటకాలు, సరదా ఆటలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఏవో రాము తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ హైదరాబాద్
Thu, 25 January 2018
epaper.ntnews.com//c/25671033

# విద్యార్థులకు మేధాన్వేష్ ఎంతో కీలకం

జీడిమెట్ల, జనవరి 24: విద్యార్థులకు మేధాన్వేష్ వంటి కార్యక్రమాలు ఎంతో కీలకమని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గడ్డం వినోద్ అన్నారు. బాచుపల్లి గ్రామం రాజీవ్ గాంధీనగర్‌లోని బీవీఆర్ఐటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సాంకేతికోత్సవం 'మేధాన్వేష్-2018' కార్యక్రమం బుధవారం జరిగింది. దీనిలో భాగంగా విద్యార్థులకు పలు పోటీలను నిర్వహించారు. వినోద్ ప్రసంగిస్తూ టెక్నాలజీ కొత్త పుంతలు సంతరించుకుంటున్న ప్రస్తుత తరుణంలో విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవాలని సూచించారు. మేధాన్వేష్ లాంటి సాంకేతిక కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. టీసీఎస్ అధిపతి ఆమ్‌బ్లీ మాట్లాడుతూ తమ సాఫ్ట్‌వేర్ కంపెనీలో కూడా హాకథాన్‌లను నిర్వహిస్తామని అన్నారు. సాంకేతిక అంశాలలో లోతుగా విశ్లేషణ చేసేందుకు దోహదపడుతుందని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీఎన్ సునీత మాట్లాడుతూ వినూత్నంగా ఈ-టెక్ బెస్ట్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి 58 కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. 20కి పైగా స్టాళ్లను ఏర్పాటు చేశారు. మేధాన్వేష్-2018 సమన్వయకర్త డాక్టర్ అన్వర్ పాషా, కళాశాల ఏఓ రాము పాల్గొన్నారు.



బీవీఆర్ ఐటీ కళాశాలలో సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న వినోద్

# సాంకేతిక అంశాలపై ఉపాధి కల్పన



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎడ్యూకేషన్ సోసైటి సెక్రటరీ గడ్డం వినోద్ తదితరులు

**మన తెలంగాణ/ బాచుపల్లి :** పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా విద్యార్థులు కొత్త విషయాలను నేర్చుకోవాలని, అందుకు మేధాన్వేష్ వంటి సాంకేతిక కార్యక్రమాలు దోహదపడుతాయని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఎడ్యూకేషన్ సొసైటీ సెక్రటరీ గడ్డం వినోద్ అన్నారు. బుధవారం బాచుపల్లిలోని బివిఆర్ఐటి మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో సాంకేతికోత్సవం "మేధాన్వేష్ 2018 " కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు టిసిఎస్ డెవ్ఆప్ అధిపతి ఆమ్బ్లిలు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ మేధాన్వేష్‌లో భిన్నమైన పోటీలు సాఫ్ట్‌వేర్ హకథాన్, ఎలక్ట్రానిక్‌ఉపకరణాల హకథాన్ వంటి పోటీలతో పాటు గ్లైడర్ పోటీలు వాయువిహాంగ్‌ను విద్యార్థినులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక అంశాలపై పట్టుదల వ్యక్తులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలిపారు. ఆమ్బ్లి మాట్లాడుతూ సాంకేతిక అంశాల యందు లోతుగా విశ్లేషణ చేయుటకు వీలువుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కళాశాలలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 58 కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారని, వివిధ రాష్ట్రాల నుంచి విశేష స్పందన లభించిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.ఎన్.సునీత, మేధాన్వేష్ 2018 సమన్వయకర్త డాక్టర్ అన్వర్‌పాషాలు తెలిపారు. అనంతరం విద్యార్థులు హస్తకళలు, వంటకాలు, సరదా ఆటలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎఓ రాము, అధ్యాపక, అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.